

# లక్ష్మి

శ్రీహరి

"లక్ష్మి కాలేజీ నుంచి వెళ్ళిపోయిందిరా సుబ్బారావు

ఆ నిజంగా

నిజంగా ఏమిటి? నా కళ్ళారా చూశాను. ప్రిన్సిపాల్ టి. సి ఇచ్చి పంపేయటం.

పుచ్చుకుందా

పుచ్చుకోక ఏం చేస్తుంది?

"ఇలా మధ్యలో ఎక్కడికి వెళ్ళిపోయింది?"

"ఏమో గురూ అంతా అయోమయంగా ఉంది. పాపం ఆ అమ్మాయి గతి ఏమౌతుందో?

ఏ కెందు కాటెంగ

అబ్బే. ఏమీలేదు రెండేళ్లు మనతో కలిసి చదివిందనీ, కలుపుగోలుతనంగా ఉంటుదనీ.

నువ్వేమైనా చెయ్యగలవా?

చెయ్యలేను

అయితే బాధపడటం దేనికి ?

ఒరేయ్ నేను మాట్లాడేది నీతో కేనా?

అవును అక్షరాలా సుబ్బారావుతో.

ఏమిట్రా మరీ అలా త్రుంచినట్టు మాట్లాడుతావు లక్ష్మి వెళ్ళిపోయిందంటే నీకు బాధగా లేదూ స్టూడెంటు లీడర్‌గా ప్రిన్సిపాల్‌తో ప్రతి చిన్న విషయానికి దెబ్బలాడగలవు గాని ఇంత ఘోరం జరుగుతా ఉంటే చూస్తూ ఎలా ఊరుకున్నావురా? ఆ మాత్రం జోక్యం కలగజేసుకుంటే ఏ సొమ్మైనా పోయేదా?

"చేసుకోగలను కానీ చేసుకోను."

అదిరిపోయాను ఏం ఇష్టంలేదా

ఉందికనకనే ... వాడి జవాబు నాకర్థం కాలేదు

సరే నీ ఇష్టం వచ్చినట్లు అఘోరించు ఎవడిక్కావాలి కానీ నీ ధోరణి నాకేమాత్రం నచ్చలేదు అంటూ వెళ్ళిపోయాను. లక్ష్మి వాళ్ళింటికి వెళ్ళాలని పించింది కానీ వెళ్ళలేకపోయాను మొహం చెల్లక.

* * *

ఇంతకీ లక్ష్మి గురించి చెప్పలేదు కదూ ఆమె మా కాలేజీలో బి. యస్ సి సెకండియర్ చదివే నా క్లాస్‌మేట్ విన్నటిదాకా. రెండేళ్ళ క్రితం బర్మా నుంచి వచ్చింది. బర్మా ఎవాక్యూస్‌లో ఆమె ఒక మనిషి చాలా అందంగా ఉంటుంది పొడవుగా సన్నగా. ఎర్రని తెలుపు ఛాయలో చక్కని నల్లని నొక్కుల జుత్తు మెరిసే కళ్ళు పాములాంటి పొడవైన జడ. తలలో విరబూసిన సన్నజాజులూ ఒక చేతికి రెండు గాజులు రెండవ చేతికి సన్నని స్ట్రాపుతో వాచీ. అరిటాకులా సున్నితమైన జొన్ను ఆమె అందాన్ని తీర్చిదిద్దుతూవుండేవి మెళ్ళో సన్నని ఒంటిపేట పిల్లిగ్రీ గొలుసు అట్రాక్టివ్‌గా ఉండేది

ఉమన్సు కాలేజీలో సీటు రాకనో చదవాలని లేదో మా కాలేజీలో బి యస్సి లో చేరింది. మొదట్లో వచ్చీరాని తెలుగు రానురాను ఇంప్రూవ్ చేసుకుంది అయినా మాటలు ఒక విధంగా క్రొత్తగానే అనిపిస్తాయి అందానికితోడు ఎక్స్‌ట్రార్డినరీ ఇంటలెక్చువల్ మెంటాలిటీ నవ్వుతూ నలుగుర్ని పలకరిస్తుంది. రెండేళ్ళు గడిచిపోయాయి నిజంగా రెండేళ్ళ గురించీ తల్చుకుంటే బోలు చెప్పలేనంత ఆనందం బాధ

గొట్టుపోయిన కాలేజీకి లక్ష్మి అచ్చం లక్ష్మీదేవిలా ఉండేది. ఆమెను చూస్తూనే గడిపేవాళ్ళు కుర్రకారు లెక్చరర్లు కూడా. ఒక్కొక్కప్పుడు కాలేజీలో కొస్తుంటే దార్లో పహరా కాసేవాళ్లు చాలామంది. లక్ష్మి పేరు తెలియనివాళ్ళూ వినని వాళ్ళూ లేరు. ఇది మా కాలేజీలోనే కాదు ఆల్‌మోస్ట్ మా ఊళ్ళో స్టూడెంట్ కమ్యూనిటీ అంతటికీ తెలుసు. బర్మా అమ్మాయి చందనపు బొమ్మ" పోతపోసిన బంగారపు ప్రతిమ అంటూ ఎవరికిష్టం వచ్చినట్లు వాళ్ళు కామెంట్ చేసేవాళ్ళు. నిజానికి అదంతా మాకు గర్వంగా ఉండేది. మిస్ యూనివర్శిటీ అనిపించుకున్న అందమైన అమ్మాయి మా కాలేజీలో అందులోనూ మా క్లాస్‌లో ఉండటం మాకెలా ఉండేదో వేరే చెప్పనవసరం లేదు

కాలేజీ యూత్ ఫెస్టివల్స్ చూడ్డానికి వచ్చిన జనమంతా దేవతని దర్శనం చేసుకున్నట్టు లక్ష్మిని చూసేవారు బయట కాలేజీలనుంచి వచ్చినవాళ్ళు లక్ష్మి ఈమేనా అని ఆమె మొహంముందే అడిగేవారు ఇది సంవత్సరానికోసారి కాబట్టి ఎలాగో సర్దుకుపోయేది. కానీ ..

ఆల్‌మోస్ట్ ప్రతి వాడూ ఆ అమ్మాయిని పదే పదే చూడటం ఏదో లవ్ ఏడిపించాలనే చిలిపి బుద్ధి కలిగి ఉండేవాళ్ళు. అలాచేసినందువల్ల ఆమె ఏనాడూ చలించలేదు కానీ అవి రానురాను ఉధృతంగా జరిగేవి అనవసరంగా పార్టీల పేర్న య వాళ్ళూవాళ్ళూ కొట్టుకోవటం మొదలెట్టారు.

పోజుకొడుతూ అచ్చం తెలుగుసినిమాలో హీరోలా లక్ష్మిని ఏడిపిస్తున్నవాళ్ళని నివారిస్తున్నట్టు కాలేజీ హీరో అనబడే ప్రకాశం రెడ్డి ఆదిశేష వర్మైరా అనవసరంగా జోక్యం కల్పించుకునేవారు. రోజు ఏదోఒక అఘాయిత్యమే ఒకరోజు ఒకడు జరిపితే రెండోరోజింకొకడు డాష్ కొడుతున్నట్టు మీదకి వెళ్ళిపోవడం ఇలా వుండేవి వీటిని వారిస్తున్నట్టు పై ప్రముఖుల సాహసకృత్యాలు అంతా చీప్ పాప్యులారిటీ కోసం ఒకణ్ణి మించిన వాడొకడు ఎవడి గొప్ప వాడిది ఇదీ కాలేజీ వాతావరణం.

నిజంగా గొడవలున్నా లేకపోయినా వాళ్ళే వాళ్ళ వాళ్ళ పార్టీలని ప్రేరేపించి చేయించేవారు. తరువాత ఎనికిరాని పోజులు అంతా నాటకంలా వుండేవి. కాని రోజులు ముందుకువస్తున్నకొద్దీ అవి నిజంగా మారిపోయాయి చాలామటుకు ఏదీ పట్టించుకునేది కాదు లక్ష్మి. మరీ మితిమీరుతూ ఉంటే వెయిటింగ్‌రూమ్‌లో కూర్చుని ఏడ్చేది. ఆమె మనోనిగ్రహానికి ఆమె సాటి.

సుబ్బారావు నేను ఆమె క్లోజ్‌ఫ్రెండ్స్ అంటే మా కాలేజిలో అసిపిలు లేనికాదు. మేకల మందిలా వందలకొద్దీ ఉన్నారు గంటన్నర మేకప్పు లేటెస్ట్ స్టైయిల్ ఫాషను తో అమ్మాయిల ముందు పోజు కొట్టటానికి. కాలేజీ ఎగ్గొట్టి మ్యాట్నీకి వెళ్ళటానికి వెనకాడలేదు. లక్ష్మి మీద వాళ్ళకి సానుభూతి లేదు. ఆమె అందం చలుకుదని చూసి ఈర్ష్య చెందేవారు అవేవో క్వాలిఫికేషన్లా ఫీలయ్యేవారు. ఆమెను నిజంగా అర్థం చేసుకున్నవాళ్ళు ఆప్యాయంగా పలకరించేవాళ్ళు ఓ పదిమందికంటే ఎక్కువ ఉండరేమో. కానీ వాళ్ళు ఏమీ చెయ్యలేక పోయేవారు. కనీసం ఆమెని ఓదార్చడానికైనా జంకేవారు. సుశీల లక్ష్మికి ప్రాణంలా ఉండేది ఎన్నో ఒడుదుడుకుల్ని ఉ జీ మర్చిపోయేట్టు చేయ గలిగింది. కానీ ఆమె ఇప్పుడు లేదు పెళ్ళిచేసుకుని అత్తవారింటికి వెళ్ళిపోయింది.

కాలేజిలో ఏర్పడిన మరో ప్రపంచం - రోజు రోజుకీ మారుతున్న పరిస్థితులని చూసి ఏమి చెయ్యాలో తోచేదికాదు ప్రిన్సిపాల్‌గారికి. శాయశక్తులా ప్రయత్నించారు లాభం లేకపోయింది సభ్యతా సంస్కారం అనే మాటలే మర్చిపోయారు చాలామంది.

లక్ష్మితో మాట్లాడుతూవుంటే నామీద సుబ్బారావు మీద తెగ ఏడ్చేవారు. వారికా అదృష్టం లేదని భ్రమపడేవారు. అయినా సహృదయాన్ననుసరించి ప్రవర్తించేవాళ్ళ మేమిద్దరం కాని మాలో ఎవరైనాగాని ఆమెతో మాట్లాడుతున్నప్పుడు చులకన చెయ్యాలని చూసేవారు కానీ లక్ష్మి ది వెన్నలాంటి హృదయం కాబట్టి ఇవేవీ పట్టించుకునేదికాదు — పట్టేదీకాదు.

కాని రానురాను ఈ సమస్యలు మరీ తీవ్రంగా మారిపోయాయి. రోజూ గొడవలే కాలేజీలో లక్ష్మి ఎంతవెనుకకు తగ్గినా ప్రతిరోజు విషయాలన్నీ ప్రిన్సిపాల్ నోటీసుకు తెస్తూనే ఉండేవ ఆయన శాయిశక్తులా ప్రయత్నించి చూశారు కాని ఏమీ లాభం కనబడేదికాదు ఆఖరుకి ఒక మార్గం ఆలోచించారు అదే .. ఆ మార్గంతో ప్రతిదీ తేలిపోతుందన్న నమ్మకంతో టి సి చేశారు నిజానికి ఆయన చేసింది చాలా మంచిదే కాని తప్పొకరిది శిక్ష వేరొకరిది.

చూడమ్మా నిన్ను నా కూతురులా చూసుకుంటున్నాను నీ కిక్కడ మనశ్శాంతి లేకుండా ఉంది. ఈ పరిస్థితుల్లో చదవటంకూడా చాలాకష్టం ఉమన్సు కాలేజీలో చదువుకో తల్లీ విన్నవే నేను ప్రిన్సిపాల్‌గారితో మాట్లాడివచ్చాను. ఆమె తప్పకుండా సీటు యిస్తానని వాగ్దానం చేసింది. వెళ్లు తల్లీ చక్కగా చదువుకో. నేనింతకన్నా ఏమి చెయ్యలేక పోతున్నానమ్మా. మరోలా అనుకోకు." అంటూ టి సి ఆమె చేతికిచ్చారు. కళ్ళ వెంబడి నీళ్ల గిర్రున తిరిగాయి ఆమెకు కాదు ఇస్తున్న ప్రిన్సిపాల్‌గారికి కిటికీలోంచి చూస్తున్న నాకు నిర్లిప్తంగా చూస్తూ కళ్ళలో నీళ్ళు కదలనివ్వకుండా విశ్వప్రయత్నంచేసి ఓడిపోయి నమస్కారం మాస్టారు

---

ఒక ప్రఖ్యాత సినీతార విదేశయాత్ర తలపెట్టింది. పాస్‌పోర్టుకోసం ఆమె అనేక కాగితాలు పూర్తిచేయాల్సి వచ్చింది

అందులో ఒక ప్రశ్న 'పుట్టినస్థలం?' అని ఉంది

దానికామె సమాధానం.

'మా అమ్మమ్మగారింటి వాకిటిలో'

— డి. వి. రాఘవానంద్.

---

అంటూ వచ్చేసింది. ఈ పరిస్థితుల్ని చక్కబెట్టడానికి ఆయనకింతకన్నా గత్యంతరం లేకపోయింది.

వరండాలో కొచ్చిన లక్ష్మి నన్ను చూసి గాఢగా నవ్వింది. నా కళ్ళు చెమ్మగిల్లిపోయాయి మరొకసారి.

సారీ లక్ష్మి ఐ యామ్ వెరీ సారీ ఐ విష్ యు మమ్మల్ని మర్చిపోకండి ఎలా అన్నానో నాకే తెలియదు.

ఇదీ ఒకందుకు మంచిదే లక్ష్మి మీరు హాయిగా చదువుకోవచ్చు. బాగా కష్టపడి చదవండి మొదట్నుంచీ మీకు ఇక్కడ ప్రతికూలాలే. అప్పుడప్పుడు మిమ్మల్ని కలుసుకోడానికి అవకాశం యివ్వండి చాలు అంతకన్న ఏమీ కోరను. మీ శ్రేయస్సుకోరి ప్రిన్సిపాల్‌గారు మీకు చక్కని మార్గం చూపించారు. విష్ యూ ఆల్ ది బెస్ట్ గొంతుక గాద్గదికంగా పలికింది.

థాంక్స్ ప్రసాద్ చాలా థాంక్స్ నేనేం బాధపడటం లేదు ఈ ఊరికి క్రొత్త ఆల్‌మోస్ట్ ఈ దేశానికే కొత్త. నా ప్రవేశం పరిచయం రెండేళ్ళు అంతే కదా! అప్పుడే నా గురించి మీలో చాలామందికి మనస్పర్థలు రావటం మంచిది కాదు. సారీ మరోలా అనుకోకండి ప్లీజ్ బీ కేర్‌ఫుల్?

నిజానికి ఆ సమయంలో ఆమెకి నమస్కారం చెయ్యాలనిపించింది. సుబ్బారావుగార్ని అడిగానని చెప్పండి. మీ కాలేజీలో చదవటం లేదని పలకరించడం మానేయకండి. నిర్భయంగా మీరూ సుబ్బారావుగారు మరే స్నేహితుడైనా మా యింటికి రావచ్చు ఐ వెల్‌కం అంటూ నెమ్మదిగా బస్సుస్టాండువైపు వెళ్ళిపోయింది.

* * *

సుబ్బారావుకి లక్ష్మి సంగతి ముందుగానే తెలుసట తెలియనట్లు నటించాడు నాముందు. స్టూడెంట్సులో ఇలా పార్టీలు వర్గాలు ఏర్పడటం ఏమీ బాగుండలేదని ఆమె శ్రేయస్సుకోరే తను ఆమెకు టీ సీ ఇచ్చి పంపించ దల్చుకున్నట్లు తన అభిప్రాయం ఏమిటనీ సుబ్బారావుని ప్రిన్సిపాల్ గారు ముందుగానే అడిగారట దాదాపు ఇలాంటి ఆలోచనేగల సుబ్బారావు అలాగే చేయండి మేష్టారు? అన్నాట్ట. ఆ సంగతి నా కిప్పుడు చెప్పాడు సుబ్బారావుకూడా ఆమెతో మాట్లాడక...

* * *

లక్ష్మి వెళ్ళిపోయి వారం రోజులైంది కాలు కాలినపిల్లిలా తిరుగుతున్నారు రెడ్డి ప్రకాశం. ఆదిశేష వర్మైరా. ఇప్పుడే కాలేజీ వాళ్ళకి తెలిసొచ్చింది అయినా పూర్తి జ్ఞానం కలుగలేదు వాళ్ళకి లక్ష్మి వెళ్ళిపోవటంతో కాలేజీకి తీరని లోటు కలిగింది జనం తమకంగా చూడటానికి ఆమె కాలేజీలో లేదు కాలేజీ ముందు మీటింగ్స్ కూడా లేవు ఆమె లేని లోటు ప్రతివాడు ఫీలౌతున్నారు. 'ఇదంతా మనమూలంగానే జరిగింది' అని సిద్ధాంతానికివచ్చారు ఆదిశేష రెడ్డి ప్రకాశం. ఎవరికి వారే ఏడుస్తున్నారు.

లక్ష్మి వెళ్ళిపోయి పదిహేనురోజులైంది ఇన్ని రోజుల్నుంచీ రోజూ [illegible]కి వెళ్ళాలనే ప్రయత్నం కానీ ఏదో ఒక విధంగా పోస్ట్‌పోన్ చెయ్యాల్సొచ్చేది ఇక లాభం లేదని ఆవాళ ఆమెని చూడాలని నిశ్చయించుకున్నాం. సినిమాప్రోగ్రాం కూడా కాన్సిల్‌చేసి మరీ వెళ్ళాం.

డిసప్పాయింట్‌మెంట్ ది గ్రేట్ డిసప్పాయింట్‌మెంట్. ఆమె లేదు కాలేజి మానేసి బెంగుళూరు వెళ్ళిపోయిందని వాళ్ళ బాబాయిగారు చెప్పారు. ఇహ రావాండీ? అయోమయంగా అడిగాను. రాదు అని సమాధానం వినపడింది. ఇన్నాళ్ళూ తాత్సారం చేసినందుకు నన్ను నేనే తిట్టుకున్నాను సుబ్బారావుకూడా మొహం వాడినట్టు పెట్టాడు. చేసేదిలేక ఆమె అడ్రసు తీసుకుని బయల్దేరాం రూముకి. వెంటనే ఆమెకు ఉత్తరం వ్రాయాలి ఇదే ఆలోచన.

తలుపు తోయగానే ఎదురుగా ఉత్తరం పోస్ట్

మాన్ కిటికీలోంచి విసిరివుంటాడు. లక్ష్మి వ్రాసింది. గబగబా విప్పి చదివాను.

డియర్ ప్రసాద్!

వెరీసారీ మీతో చెప్పకుండా మన వూరు వదిలేసి ఈ వూరు రావాల్సొచ్చింది టైములేక తప్పనిసరై వచ్చేశాను ఇక్కడ మా అక్కయ్యతో ఉంటున్నాను ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తున్నాను చదువు ఇక నాకు రాసిలేదనే చెప్పాలి. నేను కాలేజీలోవున్న రెండేళ్ళలో మీ స్నేహం భలే అండదండగా ఉండేది. మీకూ సుబ్బారావు గారికి ఆ జన్మాంతం ఋణపడి ఉంటాను. మీ నిదానతనం, కలుపుగోలుతనం సింప్లిసిటీ నాకెంతో నచ్చేవి. రెండువందల మంది అమ్మాయిల్లో నింపుగా తోడుగా నాకు ఒక్కరు నిలవలేదు దానిక్కారణం వారి వారి భయాలే నేను కాలేజీలో ఉన్న రెండేళ్ళలో మీరూ సుబ్బారావు గారు ప్రిన్సిపాల్‌గారు ఎదుర్కొన్న సమస్యలన్నీ నాకు జ్ఞాపకం ఉన్నాయి నిజంగా అవే నయమేమో ఉమన్స్ కాలేజీ కన్న అనిపించింది నా నాలుగు రోజుల అనుభవం ఉమన్స్ కాలేజీలో.

నా మంచి గురించి ప్రిన్సిపాల్‌గారు టీ సీ ఇచ్చి ఉమెన్స్ కాలేజీలో చేర్పించారు ఆ ఉద్దేశాన్నే సుబ్బారావుగారు బలపరిచారు. మీరు మంచి దన్నారు. నేను సంతోషించాను. నా మనశ్శాంతి కోసం ఇలా చెయ్యాల్సొచ్చిందమ్మా ప్రిన్సిపాల్ గారి మాటలు ఇంకా మనసులో రింగు రింగు మంటూనే ఉన్నాయి.

కాని నన్ను వింతగా క్రొత్తగా అనుమానంగా చూస్తున్న లెక్చరర్లు స్టూడెంట్సు ఎందుకలా చేస్తున్నారో నన్నది గ్రహించలేని స్థితిలో లేకపోయినా ఫలానా కాలేజీలో అబ్బాయిల్తో తిరిగి చెప్పలేనంత క్షమించలేనంత గ్రంథం నడిపి కాలేజీకి చెడ్డపేరు తెప్పించినందుకు నన్ను టి సి ఇచ్చి పంపారు అని నా మొహంమీద వ్రాసి ఉన్నట్లుగా ఉమన్స్ కాలేజీలో నా రాకకు ఒక కారణం సృష్టించబడి నప్పుడు నేనిక్కడ ఉండటంలో అర్థంలేదనిపించింది అందుకే ఊరు వదలి దూరంగా వచ్చాను. వైజాగ్‌ అడ్రసుకి తరచు ఉత్తరాలు వ్రాస్తుండండి.

విత్ బెస్ట్ విషస్ -

లక్ష్మి

నా కళ్ళలో నీళ్లు గిర్రున తిరిగాయి.

★

# పాతఅచ్చులో కొత్తకథ

## మూడో రకం

శ్రీరామ చంద్రుడు వనవాసానికి వెళ్ళేప్పుడు అయోధ్య ప్రజలందరు పొలిమేరల



దాకా సాగనంపటానికి వెళ్ళారట. వాళ్ళు ఇంకా ముందడుగువేయబోతూ తనతో అడవులకు వచ్చే ఉద్దేశం కనబరచేసరికి రాముడు వాళ్ళకిలా అప్పీలు చేశాడు.

స్త్రీ పురుషులందరికి నగరానికి మరలి పోవలసిందిగా నా వినతి నా పట్ల మీరు చూపుతున్న ప్రేమానురాగాలకు కృతజ్ఞతలు ఈ మాటచెబుతూ తాను అరణ్యాగమనోన్ముఖుడయాడు సీతా లక్ష్మణులతో సహా

పద్నాలుగేళ్ళ వనవాసం పూర్తిచేసుకుని దుష్టశిక్షణ శిష్టరక్షణ కావించి తిరిగి అయోధ్యకు విజయంచేస్తూ నగరసీమలలో కనబడిన దృశ్యానికి నిర్ఘాంతపడ్డాడు. తనను సాగనంపటానికి వచ్చిన ప్రజలలో కొందరు అలాగే నిలబడి వున్నారు.

వాళ్ళమొహాలమీద పద్నాలుగు గ్రీష్మాల గుర్తులు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి.

ఏమిటిలా నిలబడిపోయారు మరలి వెళ్ళమని చెప్పానుకదా అన్నాడు శ్రీరామ చంద్రుడు దానికి వాళ్ళు వినయవినమిత గాత్రులై సమాధానం చెప్పారు స్వామీ! స్త్రీ పురుషులందరినీ వెళ్ళమని చెప్పారుగాని మా సంగతి సెలవిచ్చారుకాదు'

శ్రీరామ చంద్రుడు తన పొరపాటు తెలుసుకున్నాడు. స్త్రీలూ పురుషులూ కాని ఆ తృతీయాప్రకృతుల భక్తికి మెచ్చి ఇలా వరం ఇచ్చాడు

'మీరు కలియుగంలో భరతఖండంలో ఏవీ అర్హతలూలేకుండా అధికారం చెలాయించే ఉన్నతపదవుల నలంకరించే (అవును? అక్షరాలా అలంకరించే) అదృష్టవంతులవుతారు పొండి అన్నాడు.

(రక్తకన్నీరు నాగభూషణానికి కృతజ్ఞతలతో)